క్లుప్తంగా

7న తూర్పుకాపు సంక్షేమ భవన నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులో 8 సెంట్ల స్థలంలో తూర్పు కాపు సంక్షేమ భవన నిర్మాణానికి ఈ నెల 7న శంకుస్థాపన చేయనున్నట్లు తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణానికి మామిడి శ్రీకాంత్, ఇజ్జాడ శివ, ఎం.వి.స్వరూప్‌లు స్థలాన్ని సమకూర్చారు. శంకుస్థాపన కార్యక్రమానికి తూర్పుకాపులంతా హాజరుకావాలని కోరారు.

శరవేగంగా అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో పెండింగ్ పనులపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, పంచాయతీ రాజ్ డీఈ సీతంనాయుడు, పీఆర్ ప్రాజెక్ట్ డీఈ ధర్మారావు, ఏఈ, జేఈలు హేమలత, పోలినాయుడు, కూర్మనాథం, అప్పన్న, సూర్యచంద్ర, శ్రీవల్లి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్



వైద్య శిబిరానికి హాజరైన గ్రామస్తులు/

రణస్థలం: పేద ప్రజల ఆరోగ్య ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. చిల్లపేటరాజాం గ్రామ సచివాలయ పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, చిల్లపేటరాజాం సర్పంచ్ కంబపు నర్సింహుల రెడ్డి, కొణతాల లక్ష్మణరెడ్డి, ఆళ్ల రవిరెడ్డి, నల్లబోతుల సత్యనారాయణ ఉన్నారు.

జేసీఐ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

శ్రీకాకుళం కల్చరల్: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. స్థానిక చైతన్య సహకార జూనియర్ కళాశాలలో జరిగిన ఈ సభకు జేసీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు జామి భీమశంకర్ అధ్యక్షత వహించి నూతన అధ్యక్షునిగా కూన అనిల్‌కుమార్‌ను సభకు పరిచయం చేశారు. సెక్రటరీగా జామి హరీష్, ట్రెజరర్‌గా మధు, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ టి.మణికంఠ, ఉర్లాం శివతేజ, డైరెక్టర్లుగా ప్రభాస్ సూర్య పద్మభూషణ్ సాయి, జాడ సాయి, జేసీ నటుకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 7న ప్రమాణ స్వీకారం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూత



ట్రైసైకిల్ అందిస్తున్న కమిషనర్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విభిన్న ప్రతిభావంతులకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ హర్షవల్లి ప్రాజెక్టు ఆర్గనైజర్ కల్లేపల్లి ఉషారాణి, క్లబ్ సహకారంతో శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో శుక్రవారం కృత్రిమ అవయవాల పంపిణీ చేపట్టారు. 25 మందికి సుమారు రూ.లక్ష వెచ్చించి కృత్రిమ అవయవాలు సమకూర్చారు. పూర్తిగా నడవలేని వారికి రెండు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఐదుగురు లయన్ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి అధ్యక్షురాలు కరణం శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్స్‌టెన్షన్ చైర్మన్ హారికా ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షుడు పి.రవికుమార్, గురుదేవ్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జి.సిగడాం: సేతుభీమవరం పంచాయతీ సర్పంచ్ తొత్తడి రామారావు కుమారుడు ప్రశాంత్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడ్డారు. దీంతో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పెనసాం గ్రామానికి శుక్రవారం వెళ్లి ప్రశాంత్‌కుమార్‌తోపాటు అతని తండ్రి రామారావును పరామర్శించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, కె.గోవిందరావు ఉన్నారు.





పెంట గ్రామంలో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ భవనాల సముదాయం

పెంట.. ఊరు మారిందంట!

- మారిన పెంట గ్రామం రూపురేఖలు
- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు
- పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు



నాడు-నేడు పథకం ద్వారా సుందరంగా తీర్చిదిద్దిన పెంట ప్రాథమికోన్నత పాఠశాల

జి.సిగడాం: పెంట.. జి.సిగడాం మండలానికి శివారున ఉన్న గ్రామమిది. సుమారు 2600 మంది జనాభా. గత ప్రభుత్వాల హయాంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ వచ్చాకే జరిగిందని గ్రామస్తులు ఆనందంగా చెబుతున్నారు. పథకాలతో పాటు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. దశాబ్దాల కష్టాలకు తెరదించుతూ తమ గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెరుగపడిన జీవన ప్రమాణాలు...



జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే అన్ని సేవలను అందుబాటులోకి వచ్చాయి. వ్యక్తిగతంగా లబ్ధిచేకూర్చడంతో పలువురు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రజల జీవన విధానం మెరుగుపడింది.

– పున్నాన సోనియా, సర్పంచ్, పెంట గ్రామం

నాడు నరకం.. నేడు ఆనందం



గత పాలకుల హయాంలో ప్రభుత్వం పాఠశాలలో చదవాలంటే ఇబ్బందులు పడేవారం. జగనన్న హయాంలో నాడు-నేడు కింద పాఠశాల రూపురేఖలు మార్చారు. జగనన్నకు మా యూత్ ద్వారా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాం.

– పి.శంకరరావు, పూర్వ విద్యార్థి, పెంట గ్రామం

ఇంటి వద్దకే ఆరోగ్య సేవలు



వైద్యం కోసం 10 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సివచ్చేది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ వచ్చాక ఇంటివద్దకే వైద్యులు వచ్చి తనిఖీలు చేసి మందులు అందిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులకు వరంలా మారింది.

– మక్క పెద్ద అప్పలనాయుడు, విశ్రాంత మేనేజర్, పెంట గ్రామం

ఈ ప్రభుత్వ హయాంలో రూ.17.53 కోట్లు

ఈ ప్రభుత్వం వచ్చాక గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు రూ.17 కోట్ల 53లక్షలు వెచ్చించారు.

డీబీటీ	రూ.14,06,51,365
నాన్ డీబీటీ	రూ.3,46,48,639
మొత్తం	రూ.17,53,00,00,4

నిర్మాణం	నిధులు
గ్రామ సచివాలయం	రూ. 25లక్షలు
రైతు భరోసా కేంద్రం	రూ.25లక్షలు
ఆరోగ్య కేంద్రం	రూ.25 లక్షలు
స్కూల్ నాడు-నేడు	రూ.28లక్షలు
గడపగడప పనులు	రూ.15లక్షలు
జలజీవన్ మిషన్	రూ.40 లక్షలు
ఆరోగ్యశ్రీ సాయం	రూ.20లక్షలు

పింఛన్ల పెంపు చరిత్రాత్మకం



శ్రీకాకుళం రూరల్: రాగోలులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

పింఛన్ల పెంపు చరిత్రాత్మకమని వక్తలు కొనియాడారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో శుక్రవారం రూ.3వేలు చొప్పున లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు పెంచారని, రూ.3వేలు అందించడం దేశంలోనే మొదటిసారని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: లావేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: నైరా, భైరి గ్రామాల పరిధిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, అంబటి శ్రీనువాసరావు, చిట్టి జనార్దనరావు



గార: కొర్నిలో ఫించన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ కన్వీనర్ పీస గోపి, పీస శ్రీహరిరావు, నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో పింఛన్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి



జి.సిగడాం: గెద్దకంచరాం గ్రామంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు

9 నుంచి యోగా తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 9 నుంచి యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రాం ద్వారా సుదర్శన్ క్రియతో పాటు ప్రాణాయామం, యోగ ధ్యానం, జ్ఞానసూత్రాలను తెలియచేస్తారని పేర్కొన్నారు. పెదపాడులోని హ్యాపీనెస్ సెంటర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఉంటుందని, వివరాలకు 7989752675 నంబర్లను సంప్రదించాలని కోరారు.

గ్రామస్తులు ఐక్యంగా ఉండాలి

శ్రీకాకుళం రూరల్: రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని, గొడవలకు ఆస్కారమివ్వవద్దని శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ శృతి అన్నారు. పెదగనగళ్లవానిపేటలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు, ఆన్‌లైన్ మోసాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం రూరల్ ఎస్ఐ విజయ్‌కుమార్ పల్లెనిద్ర చేపట్టారు. కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెం సమీపంలోని తోటల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. ఈ సందర్భంగా రూ. 4,200 స్వాధీనం చేసుకొని, ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అదే విధంగా, తోటపాలెం లోని పాన్ షాప్‌లో ప్రభుత్వ మద్యం షాపు నుంచి తెచ్చి ఏడు క్వార్టర్ బాటిళ్లను వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

క్రికెటర్‌కు అభినందన

ఎచ్చెర్ల క్యాంపస్: సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయం పోటీల్లో పాల్గొనే జేఎన్‌టీయూ విజయనగరం జట్టుకు ఎచ్చెర్లలోని వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎంబీఏ మొదటి ఏడాది విద్యార్థి ముద్దాడ సాయిప్రశాంత్ ఎంపికయ్యారు. ఈ విద్యార్థిని ప్రిన్సిపాల్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు, కళాశాల సిబ్బంది శుక్రవారం అభినందించారు.

సంక్షిప్తంగా..

రీసర్వేలో మార్పుపై దరఖాస్తుల స్వీకరణ



డీటీతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

గార: మండలంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా జరిగిన రీసర్వేలో దిద్దుబాట్లకు ప్రభుత్వం అవకాశమిచ్చిందని, సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం వాడాడలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమాకవికి సత్కారం

శ్రీకాకుళం కల్చరల్: రాజమహేంద్రవరంలో జరుగుతున్న 2వ ప్రపంచ తెలుగు మహాసభల్లో శ్రీకాకుళం పట్టణానికి చెందిన భోగెల ఉమాకవిని ఘనంగా సత్కరించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో గైట్ కళాశాలలో జరుగుతున్న కవి సమ్మేళనంలో మొదటి ఆవృతానికి అతిథిగా పాల్గొన్నందుకు బంగారు పతకం, ధృవపత్రంతో సత్కరించారు. అదే వేదికపై ఉమాకవి రచించిన తెలుగు భాషకు వందనాలు కవితను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జానపద కళాకారులు పొట్నూరి హరికృష్ణ, ఎస్ఆర్ఎస్ కొల్లూరి, మణిపాత్రుని నాగేశ్వరరావు, డబ్బీరు గోవిందరావు, కె.వి.రాజారావు, కె.జనార్దనరావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన సామ్రాజ్యలక్ష్మీ యాగం



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న సామ్రాజ్య లక్ష్మీ యాగం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నాడీ జ్యోతిష్యులు, హోమ సహస్రావధాని రామానంద నాథ మురపాక కాళిదాసు యాజీ మాట్లాడుతూ సమాజంలో అందరూ సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశంతో యాగం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహ అర్చకులు ఆరవెల్లి చంద్రశేఖర శర్మ పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో ఏపీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘ నేతలు చౌదరి పురుషోత్తంనాయుడు, హెచ్.సాయిరాం, డీవీ రమణ, మురళి, రవిశంకర్, అప్పలరాజు, ఎ.రమేష్, చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బొంతలకోడూరులో ఉచిత వైద్య శిబిరం

ఎచ్చెర్ల: బొంతలకోడూరు గ్రామ పంచాయతీ పరిధి చిన్నరుప్పపేట గ్రామంలో యువజన చైతన్య సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మజ్జి మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు రుప్ప కృష్ణ, కార్యదర్శి రుప్ప లక్ష్మి, జాయింట్ సెక్రటరీ మజ్జి కుసుమ, ట్రెజరరీ కనుగుల రవికుమార్, సేవా సంస్థ సభ్యులు గొర్లె లక్ష్మంనాయుడు, కొమ్ము సింహాద్రినాయుడు, గుండ సూర్యనారాయణ, ఎండ ముసలినాయుడు ఉన్నారు.

7న దత్త విజయానంద తీర్థ స్వామి రాక

శ్రీకాకుళం కల్చరల్: దత్తపీఠ బాలస్వామి దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఈ నెల 7న శ్రీకాకుళంలోని దత్తక్షేత్రానికి విచ్చేస్తారని నిర్వాహకులు లాడె వాసుదేవరావు, గవర గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

దళారులను ఆశ్రయించవద్దు

జి.సిగడాం: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ మక్క వెంకటిసాయి అన్నారు. ఆనందపురం ఆర్‌బీకేలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందన్నారు.